Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 6 -6-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



**అవస్థలుపడుతున్న లబ్ధిదారులు**

**రోజంతా క్యూలో**

**నిల్చోవాల్సి వస్తున్నదని ఆవేదన**



# మూడు నెలల రేషన్‌కుకిలోమీటర్ల క్యూ

**దుకాణాల ముందు ఎక్కడ చూసినా లబ్ధిదారులు బారులు తీరి కనిపిస్తున్నారు. ఎండలో గంటల తరబడి క్యూలో నిలబడుతున్నారు. రేషన్ సరకుల కోసం వెళ్తే ఆ రోజంతా పని మానుకుని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలలకు సరిపడా రేషన్ సరకులను ఒకేసారి పంపిణీ చేస్తుండటమే దీనికి కారణం. మూడు నెలల సరకులను ఒకేసారి నమోదు చేస్తుండటంతో బయోమెట్రిక్ మిషీన్లు.. మొరాయిస్తున్నాయి.**

దానికి తోడు లోఫ్రీక్వెన్సీ సమస్య మరింతగా వేధిస్తున్నది. దీంతో ఒక్కరికీ రేషన్ సరకులు ఇచ్చేసరికి పది నిమిషాల నుంచి అర గంట సమయం పడుతున్నదని డీలర్లు చెబుతున్నారు. లో ఫ్రీక్వెన్సీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, మిషీన్లు మార్చడమో ఫ్రీక్వెన్సీ అప్‌డేట్ చేయడమో చేయకుంటే ఈనెలలో లబ్ధిదారులందరికీ సరకులు పంపిణీ చేయడం కష్టమవుతుందని చెబుతున్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని కోరితే స్పందించడంలేదని వాపోతున్నారు. మూడు నెలలకు సరిపడా సరకులు ఇవ్వాలంటే మిషీన్లు కూడా సరైనవి ఉండాలని అధికారులకు విన్నవించినా ఉన్నవాటితోనే సరకుల పంపిణీ పూర్తి చేయాలంటున్నారని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నెలాఖరులోగా రేషన్ సరకుల పంపిణీ పూర్తయ్యే అవకాశం లేదని తేల్చి చెబుతున్నారు. - (క్రైమ్ మిర్రర్):

మిగతా 2లో

# పని కోసం వచ్చి నగలు చోరీ

ఉస్మానియా యూనివర్సిటీ: పని కోసం వచ్చి ఇంట్లో నగలు దొంగలించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయపురి కాలనీలో ఉండే వెంకటేశ్వర్లు ఇటీవల విజయపురి కాలనీలో ఒక అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్ ని కొనుగోలు చేసి తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. వారికి ఇంటి పనిమనిషి అవసరమని తెలుసుకొని గత నెల 31న ఇద్దరు ఆడవాళ్లు వాళ్ల ఇంటికి వెళ్లి తాము దగ్గరలోనే ఉంటామని పనిచేస్తామని తెలిపారు. నమ్మిన వెంకటేశ్వర్లు వాళ్లని పనిలోకి తీసుకుంది. అదే రోజు వారు హడావుడిగా పని ముగించుకుని ఇంటికి వెళుతుండగా యజమానురాలు వారి ఫోన్ నెంబర్లు, చిరునామా అడిగినా, తర్వాత ఇస్తామని దాటేసి వెళ్లిపోయారు.వారు వెళ్లిపోయాక బీరువాలో భద్రపరిచిన రెండు జతల

2లో

# కాల్చి రమ్మంటే.. అమ్ముకుంటున్నారు

- ఆబ్కారీశాఖలో రాజ్యమేలుతున్న మత్తు మాఫియా
- ఆయా కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్, గంజాయి పక్కదారి
- షాద్‌నగర్ ఘటనతో బట్టబయలు



# మూడు నెలల రేషన్‌కుకిలోమీటర్ల క్యూ

**టోకెన్లు ఇస్తూ.. రోజుకు 20 మందికే..**

లోఫ్రీక్వెన్సీ సమస్యతో రేషన్ సరకుల పంపిణీ ఆలస్యమవుతుండటం, లబ్ధిదారులు గంటల తరబడి దుకాణాల ముందు బారులు తీరుతుండటంతో కొన్ని ప్రాంతాల్లో రోజుకు 20 మందికి టోకెన్లు ఇస్తూ సరుకులు సరఫరా చేస్తున్నారు. బేగంపేట సర్కిల్‌లోని దాదాపు 70 దుకాణాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. రోజుకు 20 మందికే ఇవ్వడం వల్ల నెలాఖరు వరకు లబ్ధిదారులందరికీ పంపిణీ చేయడం సాధ్యం అవుతుందా? అనే సందిగ్ధంలో ఉన్నారు. దుకాణాదారులేమో నెలాఖరు దాకా సమయం ఉన్నది కాబట్టి.. పంపిణీ పూర్తి చేస్తామని చెబుతున్నారు. ఇలా రోజుకు 20 మందికి పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారులు బారులు తీరడం, సమయం వృథా కాకుండా ఉంటుందని అంటున్నారు. రోజంతా క్యూలో నిలబడే పరిస్థితి ఉండదని చెబుతున్నారు. ఇప్పటికైనా అత్యాధునిక మిషిన్లు సరఫరా చేస్తే రేషన్ దుకాణాల్లో ఈ పరిస్థితి రాకుండా ఉంటుందని లబ్ధిదారులు అంటున్నారు. గంటల తరబడి రేషన్ దుకాణాల ముందు ఎదురు చూస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నిస్తున్నారు. పనులు మానుకుని రోజంతా క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# పని కోసం వచ్చి నగలు చోరీ

బంగారు చెవి పోగులు, బంగారు గొలుసులు, ఒక బంగారపు ఉంగరం దొంగిలించారని యజమానురాలు గమనించింది. దీంతో వెంకటేశ్వర్లు లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రఘుబాబు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో క్రైమ్ సిబ్బంది చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు గాలించి నిందితులను పట్టుకున్నారు. నేరానికి పాల్పడిన బోయ రషీద ను అదుపులోకి తీసుకొని చోరీకి గురైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను చంచల్‌గూడ జైలుకు పంపించారు.



# కాల్చి రమ్మంటే.. అమ్ముకుంటున్నారు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆబ్కారీ శాఖలో మత్తు మాఫియా రాజ్యమేలుతోంది. ఆయా కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలు దహన వాటికల నుంచి పక్కదారి పడుతున్నాయి. డ్రగ్స్, గంజాయి తదితర మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టాల్సిన ఆబ్కారీ శాఖలోని కొందరు సిబ్బందే, కంచె చేనును మేసిన చందంగా ధ్వంసం చేయాల్సిన మత్తు పదార్థాలను మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఇప్పటికే కొందరు అధికారులు, సిబ్బంది మత్తు మాఫియాలతో అంటకాగుతున్నారంటూ వస్తున్న ఆరోపణలకు, తాజాగా గంజాయి విక్రయం కేసులో తాండూరు ఎక్సైజ్ కానిస్టేబుల్ పట్టుపడడం మరింత ఆజ్యం పోస్తోంది.

**పర్యవేక్షణ లోపమా.. వ్యాపారమా..**

తాండూరు ఎక్సైజ్ కానిస్టేబుల్ గులాం సుల్తాన్ అహ్మద్ ఆబ్కారీ శాఖలోని కొందరు అధికారులకు నమ్మిన బంటు. డ్రగ్స్, గంజాయి కేసులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాడనే ప్రచారం ఉంది. అయితే అధికారుల నమ్మకాన్ని, నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న సుల్తాన్ అహ్మద్ గత కొంత కాలంగా పట్టుబడిన గంజాయిని తిరిగి విక్రయించడం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈనెల 4న షాద్‌నగర్ పోలీసుల తనిఖీల్లో సుల్తాన్ అహ్మద్ బంధువు అంజద్ పట్టుబడటంతో ఈ ఘటన బట్టబయలైంది. అయితే నిందితుడు గంజాయి మాత్రమే విక్రయిస్తున్నాడా లేక కొకైన్ వంటి ఖరీదైన డ్రగ్స్ కూడా విక్రయిస్తున్నాడా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. దీనిపై ఎక్సైజ్ అధికారులు పెదవి విప్పకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

**మార్కెట్లోకి ఎంత.. దహనవాటికల్లోకి ఎంత?**

డ్రగ్స్ నిర్మూలన కోసం ఆబ్కారీ శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌టీఎఫ్, డీటీఎఫ్ వంటి పలు రకాల ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ప్రతి రోజు సంబంధిత అధికారులు ఏదో ఒక చోట డ్రగ్స్ లేదా గంజాయి కేసులు పట్టుకోవడం, నిందితులను అరెస్టు చేసి, మత్తు పదార్థాలను సీజ్ చేయడం చూస్తున్నాం. కానీ అదే సమయంలో పట్టుబడిన మత్తు పదార్థాలు కేసు దర్యాప్తు తరువాత దహన వాటికలకు వెళ్తున్నాయా లేక తిరిగి మార్కెట్లోకి వేళ్తున్నాయా అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. నిబంధనల ప్రకారం పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను కేసుల దర్యాప్తు ముగిసిన తరువాత ప్రభుత్వ గుర్తింపు పొందిన రసాయన దహన వాటికల్లో ఉన్నతాధికారుల అనుమతి, ఆదేశాల మేరకు దహనం చేస్తారు.

ఈ ప్రక్రియ మొత్తం సీనియర్ అధికారుల పర్యవేక్షణలో జరగాలి. మత్తు పదార్థాలను దహన వాటికలకు తరలించే ముందు, తరలించిన తరువాత తూకం సరిగ్గా ఉందా లేదా పరిశీలిస్తారు. కానీ తాజా ఘటనలో పట్టుబడిన గంజాయి, గడిచిన మార్చి నెలలోనే దహనం చేసినట్లు రికార్డులో నమోదై ఉంది. అంటే దహనం చేయాల్సిన గంజాయి దహన వాటిక వరకు చేరుకున్న తరువాత అక్కడి నుంచి తప్పించారా లేక మార్గ మధ్యలోనే కొంత గంజాయిని దొంగిలించారా అనేది ప్రశ్నార్థకం.

**ఆరోపణలు ఉన్న అధికారులను అందలం ఎక్కించడంతోనే**

మత్తు మాఫియాలతో సంబంధాలున్నట్లు గతంలోనూ కొందరు అధికారులపై ఆరోపణలు వచ్చినా వారినే అందలం ఎక్కిస్తుండడంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నట్లు సొంత శాఖలోనే వినిపిస్తున్నాయి. గతంలో ధూల్‌పేట కేంద్రంగా పనిచేసిన ఒక అధికారి నలుగురు కానిస్టేబుళ్లతో కలిసి గుడంబా, మత్తు మాఫియాలతో అంటకాగినట్లు అప్పట్లో ఆరోపణలు గుప్పుమన్న విషయం తెలిసిందే. సదరు అధికారి ఆ కానిస్టేబుళ్ల సహకారంతో పెద్ద ఎత్తున కేసులు పట్టుకుంటూ నిందితుల పట్ల సింహంలా అధికారుల మన్ననలు పొందుతూనే మరోపక్క కనిపించని సింహంలా గుట్టుచప్పుడు కాకుండా మత్తు మాఫియా నుంచి అందినంత దండుకుంటూ పరోక్షంగా గుడంబా, మత్తు వ్యాపారాలకు సహకరించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో కొంత కాలం సదరు అధికారిని పక్కన పెట్టినా, మళ్లీ తన పలుకుబడితో సదరు అధికారి కీలక బాధ్యతలు పోషిస్తున్నట్లు సొంత శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మత్తు రాకెట్ గుట్టురట్టు

**రూ.48 లక్షల అల్ప్రాజోలం పట్టివేత**



నిషేధిత అల్ప్రాజోలం మాత్రలను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు అయ్యింది. గురువారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి వివరాలను వెల్లడించారు. నగరానికి చెందిన పువ్వాడ లక్ష్మణ్, పొద్దుటూరుకు చెందిన కేతుపల్లి మునిశేఖర్ నిషేధిత అల్ప్రాజోలం మాత్రలను ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్ నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, నగరంలో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కల్తీ కల్లు తయారీలో మత్తు కోసం వినియోగించే ఆల్ఫాజోలం మాత్రలను యూపీ, బీహార్ తదితర రాష్ట్రాల్లో నాలుగు రూపాయలకు ఒక మాత్ర చొప్పున కొనుగోలు చేసి నగరంలో రూ.10 నుంచి రూ.20కి ఒక మాత్ర చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ లీడర్ సుభాశ్ చందర్ బృందం, ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు బృందం, డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అనిల్ రెడ్డి, గోవింద సింగ్‌లు కలిసి హయత్‌నగర్‌లోని ఆటోనగర్‌లో నిందితుల నివాసం వద్ద మాటు వేశారు. కొరియర్ ద్వారా వచ్చిన డ్రగ్స్‌ను తీసుకుంటుండగా డీసీఏ, ఆబ్కారీ బృందాలు సంయుక్తంగా కలిసి దాడులు చేసి నిందితులిద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.48లక్షల విలువ చేసే లక్షా 80వేల అల్ప్రాజోలం మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్, సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉజ్వలా రెడ్డి, రంగారెడ్డి ఏఈఎస్ జీవన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 56/1984 తరహా ఆర్డినెన్సును కేంద్రం జారి చేయాలి ? గోపి రజక

రజకుల అభివృద్ధి ఎస్సీతోనే సాధ్యం - సి.వెంకటయ్య

**వికారాబాద్, జూన్ 05(క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/ 1984 ఆర్డినెన్సును అధ్యాయనం చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మిగతా 11 రాష్ట్రాలను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా ఆర్డినెన్సు జారీ చేసి దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న ధోభీలకు ఎస్సీ రిజర్వేషన్ అవకాశాన్ని కల్పించాలని గోపి రజక కోరారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా సంయుక్త కార్యదర్శి సి. వెంకటయ్య , పట్టణ అధ్యక్షులు వెంకటప్ప అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి గ్రామ మాజీ సర్పంచ్ సంగెపల్లి రమేష్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , అంబేద్కర్ యువజన సంఘం అన్నారం అధ్యక్షులు సాయిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు . గోపి రజక మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో టీడీపీ పార్టీ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టీడీపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని , తెలంగాణ బీజేపీ పార్టీ 2018 మ్యానిఫెస్టోలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని అన్నారు కానీ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో రజకుల ఎస్సీ



అంశాన్ని ఎందుకు లేవనెత్తడం లేదో, ఎస్సీ అంశంపై 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎందుకు ఆ దిశగా అడుగులు వేయడం లేదో రజక కులస్తులకు మూడు పార్టీలు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.అశోక్ , జిల్లా ఉపాధ్యక్షులు బాలప్ప, సీనియర్ నాయకులు సుందరప్ప , మహేష్,బీమప్ప , విజయ్, వీరేశం , ఆనంద్,శేఖరప్ప, కృష్ణ,సాయమ్మ,పెద్ద మల్లమ్మ,నిర్మలమ్మ, పార్వతమ్మ,మంజుాల , రత్నమ్మ, చిన్న మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు

**బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ గిరి.**

**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 05( క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని, సగానికి పైగా అనర్హులకే ఇండ్లు కేటాయించారని , భూములు ఉన్నవారికి అర్హత లేనివారికి ఇల్లులు కేటాయించారని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతివాటం ప్రదర్శించారని బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఎంతోమంది నిరుపేదలు భూములు లేక, ఇండ్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారికి కాకుండా కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో సగానికి పైగా అనర్హులేననీ అన్నారు. ప్రజాపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా జరగాలని ప్రతి నిరుపేదకు పథకం అందాలని ప్రభుత్వ పెద్దలు ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెబుతుంటే. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం వారి ఆదేశాలను విస్మరించి ఇష్టరీతిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. ప్రజాపాలనలో ప్రభుత్వ అధికారుల పాత్ర పేక్షక పాత్ర గానే మిగిలిందని, దరఖాస్తుదారుని పూర్తి స్థితిగతులు, వివరాలు వాస్తవాలను తెలుసుకోకుండానే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన లిస్ట్ ఫైనల్ చేయడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి ప్రజలు ప్రభుత్వ అధికారులను విశ్వసిస్తారు వారిపైనే భరోసా పెడతారు. కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆదేశాలతో నడవడం నిజంగా బాధాకరమే.



అధికారులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించలేదనేది స్పష్టంగా స్పష్టమవుతుంది. ఇందిరమ్మ కమిటీల పేరా నడిచిన రాజకీయం అంత ఇంత కాదు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపిక ప్రక్రియలో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకే వత్తాసు పలుకుతున్న అధికారుల పేర్లను రెడ్ బుక్ లో రాసుకుంటాం వచ్చేది మా ప్రభుత్వమే అప్పుడు తప్పక చూసుకుంటామని తెలిపారు.ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. గ్రామాల ల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మళ్లీ సారె రావాలి, కారె కావాలి, కేసీఆర్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ స్థాయిలో గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా బిఆర్ఎస్ పాలన జరిగితే....నేడు కక్షలు, కుట్రలు,కుతంత్రాలతో కక్ష సాధింపు చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సదస్సులు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి సదస్సు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ ఎస్ హరికృష్ణ అన్నారు గురువారం సీతారాంపురం మాసన్ పల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూభారతిలో రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల పరిష్కారం కోసం విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు కార్యక్రమానికి మంచి స్పందన ఉందని రైతులు తమ సమస్యలను తెలియజేస్తున్నారని మేము ఇచ్చే దరఖాస్తు ఫారం నింపి మీ దగ్గర ఉన్న దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిపినట్లైతే పూర్తి విచారణ జరిపి రైతులకు న్యాయం



చేస్తామని అన్నారు ముఖ్యంగా చనిపోయిన వారి స్థిర చరస్తులు కలిగి ఉన్న రైతులు సర్వేనెంబర్ ప్రకారంగా ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న చేసుకోవాలన్నారు పెండింగ్ లో ఇతర సమస్యలు ఏవి ఉన్నా కూడా ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లయితే విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు ఇందులో భాగంగా సీతారాంపురం గ్రామంలో నుండి 25 దరఖాస్తులు రాగ మాసాన్ పల్లి గ్రామంలో నుండి 11 దరఖాస్తులు వచ్చినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నీలిమ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ఐ అనసూర్య కృష్ణ నాగార్జున ఎల్లయ్య యాదగిరి మాధవి ఉమా వెంకన్న యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నిర్మాణాలు వేగవంతం చేయాలి



27 ఇండ్లు శాంక్షన్

ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనులు..


**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం 400 నుంచి 600 పెట్లకు మించకుండా ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రావు గ్రామపంచాయతీ సెక్రటరీ మొహమ్మద్ మునోవర్ గుండాల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడిశెట్టి వెంకన్న గౌడ్ కొడవర్తి భాస్కర్ మైస రమేష్ అన్నెపర్తి యాదగిరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ పరిధిలోని భగత్ సింగ్ తండాలో రూ.15 లక్షలతో మురుగు కాలువ, కేశవ నగర్ లో రూ.25 లక్షలతో సైడ్ డ్రైనేజీ, రాఘవేంద్ర కాలనీలో రూ. 22 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, బాలరాం నగర్ లో సిసి రోడ్డు, సుభాష్ నగర్ 8వ వార్డులో రూ.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ. 10 లక్షల పనులకు భూమి పూజ చేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా కల్వకుర్తి పురపాలక కార్యాలయంలో మొక్కలు నాటారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో చేతివృత్తుల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచులు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, పార్టీ నాయకులు పుర బృంది తదితరులు పాల్గొన్నారు.





## కొనసాగుతున్న రామన్న కల్యాణ కానుక

**దేవరకొండ టౌన్ జూన్ 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా రెండు వేల పదహారు రూపాయలను రామన్న కల్యాణ కానుకను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచనతో అందిస్తున్నారు నేడు మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల వీరయ్య -లక్ష్మమ్మ ల కుమార్తె మౌనిక వివాహం దేవరకొండ కు చెందిన సురేష్ తో జరిగింది ఈవివాహానికి హాజరై కానుకను అందించారు.వీరి పదవి కాలం అయిపోయిన కూడా కానుక ను అందిస్తున్నందుకు గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు ఆయానవెంట మాజీ ఉప సర్పంచ్ వెంకట్. గ్రామస్తులు.కొర్ర శ్రీకాంత్. స్వామి. మల్లేష్. నాగరాజు.ప్రభు. అంజయ్య. పెంటయ్య. రమేష్ మల్లయ్య.రాజు. కాశయ్య. ప్రవీణ్. తదితరులు ఉన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...!

**నవాబ్ పేట్ హరితసేన ఇంచార్జ్ ఘనపురం శాంత్ కుమార్...!**

**క్రైమ్ మిర్రర్ / జూన్ (5)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని నవాబ్ పేట్ హరితసేన ఇంచార్జ్ ఘనపురం శాంత్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, రాష్ట్ర హరితసేన సెక్రెటరీ అమృత్ లాల్ చౌహన్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో నవాబ్ పేట్ హరితసేన ఇంచార్జ్ ఘనపురం శాంత్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విలయాల నుండి తప్పుంచు కోవాలంటే తప్పకుండ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది అన్నారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని కాపాడే బాధ్యత కూడా తీసుకోవాలి చెప్పారు.ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని మొదలు పెట్టి అందరిని భాగస్వామ్యం చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ శాంత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చి అభిమానం – జీవితం అంధకారం

- ప్రాణాలు తీస్తున్న పిచ్చి అభిమానం
- అభిమానం హద్దులు దాటితే భవిష్యత్తు అంధకారమే
- ఇటీవల తరచూ జరుగుతున్న ప్రమాదాలు పిచ్చి అభిమానానికి నిదర్శనంగా మారుతున్నాయి





**అనంతపూర్, జూన్ 05(క్రైమ్ మిర్రర్):** ఒకప్పుడు అభిమానం అనేది ఆదరణ, ప్రేమ, గౌరవం అనే భావాలతో నిండిన ఒక పవిత్రమైన పదంగా ఉండేది. కానీ ఈ మధ్య కాలంలో ఇది విచక్షణ కోల్పోయిన, భయానక పరిణామాలను తెచ్చే "ఫ్యానిజం"గా మారుతోంది. అభిమాని అనబడే వ్యక్తి పరిమితి దాటి వెళ్లినప్పుడు, అది మనోరోగ లక్షణంగా మారుతోంది. మన దేశంలో ఇటీవల జరిగిన కొన్ని దురదృష్టకర సంఘటనలు దీనికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

### పుష్ప ప్రమోషన్ ఈవెంట్ - కుటుంబం చిన్నాభిన్నం

హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన ఒక సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో, సెలబ్రిటీని చూసేందుకు వచ్చిన వేలాది మంది తొక్కిసలాటకు గురయ్యారు. ఒక మహిళ అక్కడే మరణించింది. ఆమె కుమారుడు ఇంకా కోమాలో ఉన్నాడు. సెలెబ్రిటీలను చూసేందుకు జనం ఎగబడడం, భద్రతా చర్యలపై ప్రభుత్వ యంత్రాంగాల నిర్లక్ష్యం... ఇవన్నీ కలిసి ఒక కుటుంబాన్ని చీకటిలోకి నెట్టేశాయి. బెంగళూరులో క్రికెటర్లు విజయోత్సవ ర్యాలీ – గెలుపు తర్వాతి విషాదం ఐపీఎల్ విజయం అనంతరం బెంగళూరులో జరిగిన క్రికెట్ ర్యాలీలో, స్టేడియం వరకు వెళ్లేందుకు ప్రయత్నించిన వేలాది మందిలో తొక్కిసలాట జరిగింది. 11 మంది అక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆట గెలిచిన ఆనందాన్ని సెలబ్రేట్ చేయడం కోసమే ప్రాణాలను పణంగా పెట్టాలా?

### బాధ్యత ఎవరిది?

ఇలాంటి సంఘటనల్లో బాధ్యత ఎవరిది? గుడ్డిగా సెలెబ్రిటీలను ఆరాధించే అభిమానులదా? భద్రత చర్యల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగాలదా? ప్రోగ్రాములు నిర్వహించేవారి మౌలిక సదుపాయాల లోపమా? ఎవరి తప్పైనా%ొ% బాధితులు మాత్రం సాధారణ ప్రజలే. తాము చేయని తప్పుకు జీవితాన్ని కోల్పోవడం ఎంత బాధాకరం!

### ఫ్యానిజం - అభిమానం కాదు, మనోవ్యాధి!

అభిమానం అంటే ప్రేరణ, ఆదర్శం. కానీ ఫ్యానిజం అంటే వ్యక్తి తన జీవితాన్ని మరచిపోయి మరొకరిలా తన జీవితాన్ని జీవించడమే. ఇది ఓ మానసిక వ్యాధిలా మారుతోంది.

### ఫ్యానిజం లక్షణాలు:

వ్యక్తిత్వం కోల్పోవడం:

నేను ఎవరు?" అనే ప్రశ్నకు సమాధానం లేకుండా, "నేను ఫలానా సెలబ్రిటీ అభిమాని" అనే లిమిటెడ్ గుర్తింపు.

### జీవిత లక్ష్యాలను మర్చిపోవడం:

చదువు, కెరీర్, కుటుంబ బాధ్యతల కంటే %–% సినిమా రిలీజ్, హీరో వచ్చేది ఎప్పుడూ అనే విషయాలకే ప్రాధాన్యత.

### అనుకరణాత్మక జీవితం:

సెలబ్రిటీ స్టైల్, డైలాగ్‌లు, దుస్తులు, మాట్లాడే తీరు%ొ% అన్నీ కాపీ పేస్ట్.

### ఆరోగ్యంపై ప్రభావం:

నిద్రలేకుండా వీడియోలు చూడటం, గంటల తరబడి వేచి ఉండటం, భోజనం మర్చిపోవడం %–% ఇవన్నీ శరీరానికీ మనసుకీ హానికరం.

### విదేశాల్లో అభిమాన సంస్కృతి ఎలా ఉంటుంది?

ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టును గౌరవించేందుకు వాళ్ల దేశ ప్రజలు పెద్దగా రోడ్డెక్కలేదు. న్యూజిలాండ్, అమెరికా వంటి దేశాల్లోనూ ఇదే దృక్కోణం. అక్కడ అభిమానాన్ని ఆచరణాత్మకంగా, సమతులితంగా చూపుతారు. అభిమానం వాళ్లకు ఒక "అనుభవం", మన దేశంలో అది "బానిసత్వం"గా మారుతోంది. అక్కడ సెలబ్రిటీలు దేవుళ్లలా కాదు, ప్రజల భాగస్వాముల్లా ఉంటారు.

### మీ జీవితానికి - మీరే హీరో!

ఒకరిని చూసి ఊగిపోవడం ముందు ఒకసారి ఈ ప్రశ్న వేసుకోండి:

" నేను నా జీవితానికి ఏం చేస్తున్నాను?" మీరు కూడా ఒక రంగంలో మేటి కాదా కావచ్చు? మీరు కూడా హీరోలే అవవచ్చు కదా? వాళ్లు ప్రయత్నించారు %–% క్రికెటర్లు అయ్యారు. వాళ్లు పట్టుదలతో ఉన్నారు %–% నటులు అయ్యారు. వాళ్లు దారులు వెతికారు %–% నాయకులు అయ్యారు. మీరూ ప్రయత్నిస్తే ఎందుకు సాధించలేరు? వాళ్ల విజయాలను చూసి స్ఫూర్తి పొందండి, కానీ జీవితాన్ని వాళ్ల కోసం త్యాగం చేయడం తప్పు. అభిమానం కావాలి మార్గదర్శకం అభిమానం గుడ్డిగా కాకూడదు. అది జ్ఞానంతో, వివేచనతో, స్పష్టతతో ఉండాలి.

### సెలెబ్రిటీలను కాకుండా - స్వీయ ప్రతిభను అభిమానించండి!

మీ జీవిత విజయాల కోసం శ్రమించండి. మీ కుటుంబం కోసం, సమాజం కోసం, దేశ భవిష్యత్తు కోసం మీరు మేటిగా మారండి. అప్పుడే – దేశానికి యువ శక్తి అవసరమైన దిశలో కదలుతుంది. మీరు ఎవరినైనా అభిమానించాలనుకుంటే%–% మీరు మిమ్మల్నే అభిమానించండి. మీ లక్ష్యాలను, కష్టాలను, స్వప్నాలను గౌరవించండి. జీవితంలో మీరే హీరోగా నిలబడండి %–% ఎవరో సెలబ్రిటీ కోసం మీ విలువైన జీవితం తాకట్టు పెట్టొద్దు! యువత మారితేనే – దేశం మారుతుంది. అభిమానం తెలివిగా ఉండాలి – పిచ్చిగా కాదు!

**జి. అజయ్ కుమార్**

# మహాదేవ్ సేవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవం

**పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



**కూకట్ పల్లి, జూన్ 05 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచ పర్యావరణ రక్షణ దినోత్సవం మహాదేవ్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొంపల్లి లో ఘనంగా జరిగాయి. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ మనందరి బాధ్యతని చెట్లను నరకకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావి భవిష్యత్ తరాల కోసం వారి ఆరోగ్యం కోసం చెట్లను పెంచాలని ప్లాస్టిక్ ఇతర వాడకాలు వాడకుండా కాలుష్యాన్ని నియంత్రించాలని ట్రస్ట్ సభ్యుల్ను అన్నారు. ట్రస్టు తరపున టాటా ఏసీ వాహనాన్ని ని ఏర్పాటుచేసి ప్రజలకు ప్రకృతి గురించి కాలుష్యం గురించి అర్థమయ్యేలా రికార్డింగ్ పాటల రూపంలో ప్రరతి గల్లీ తిరుగుతూఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ. ఆర్.పి సింగ్, జాయ్ కిడ్స్ స్కూల్ ఫౌండర్ సుధా, రాకేష్, ఆర్థోపెడిక్ హాస్పిటల్ ఫౌండర్ రాకేష్, హాస్పిటల్ ఫౌండర్ సురేఖ, విజయ సాయి, కాలేజ్ సిబ్బంది, హయతి కాలేజ్ సిబ్బంది, హాజరయ్యారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు హర్ష వ్యక్తం చేస్తూ ట్రస్ట్ ని అభినందించారు. మహాదేవ్ సేవ ట్రస్ట్ సభ్యులు వేముల రాకేష్, మాధవరావు, విశాల, స్వాతి, సుజాత, ప్రసన్న గీత, లక్ష్మణరావు, వివేక్, దేవేందర్, కాలనీవాసులు హాజరయ్యారు. కాలనీవాసులు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మన అందరికీ ఉందన్నారు .అలాగే జయభేరి పార్క్ కాలనీలో రోడ్లు గుంతలు ఉన్నందున నిత్యం యాక్సిడెంట్స్ అవుతున్నాయన్నారు. జయభేరి కాలనీలో పార్కులు లేనందున ఇక్కడ పార్కులు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు త్వరగా రోడ్లను బాగు చేసి పార్కులు ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలకు తగిన న్యాయం చేయాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.



## మొక్కలతోనే మనిషి మనుగడ ఉంటుంది

**చినుకని యువరాజు**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 05(క్రైమ్ మిర్రర్):** మొక్కలతోనే మనిషికి మనుగడ ఉంటుందని సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు అన్నారు. భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ పర్యావరణదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి, నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచీకరణ నేపథ్యంలో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. ప్లాస్టిక్ వినియోగం పెరగడం, చెట్ల నరికి వేత, వాయు కాలుష్యం, జల కాలుష్యం వంటి చర్యలు పర్యావరణానికి ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సందీప్, గడ్డం సాగర్, సిరిమల్లె జస్వంత్, పగడాల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నల్గొండ జిల్లా క్రీడల మరియు యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి హాకీ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మే నెల ఒకటో తారీకు నుండి జూన్ 5 వరకు వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరం 50 మంది విద్యార్థులతో విజయవంతంగా ముగిసిందని హాకీ కోచ్ గంగపురం రాము తెలియజేశారు ఈ సందర్భంగా హాకీ శిక్షణ తీసుకున్న విద్యార్థులకు చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, కలిసి విద్యార్థులకు హాకీ సాక్స్ ను పంపిణీ చేశారు, వీరితోపాటు హాకీ సీనియర్ క్రీడాకారుడు ఉయ్యాల నరేష్ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, క్రీడల వల్ల పోటీ తత్వం పెరుగుతుందని, వాటితోపాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కొండ పరమేష్, ఎలుగు శేఖర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు జనపాల శ్రీను , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, హాకీ సీనియర్ క్రీడాకారుడు బండ్ల నరేష్ , సుంకరి శేఖర్, జనగం స్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఈనెల 14న రమ్య గ్రౌండ్లో మెగా రక్తదాన శిబిరం, పండ్లు, మొక్కల పంపిణీ

**బ్యానర్ ని ఆవిష్కరించిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, జూన్ 05 (క్రైమ్ మిర్రర్) :**అడ్వకేట్ వాసుదేవుడు, మెగా అభిమానుల సమక్షంలో ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం విజయానికి సూచికగా ఈ నెల 14వ న రమ్య గ్రౌండ్ లో జరుగు రక్తదాన శిబిరం, పండ్ల, మొక్కల పంపిణీ కార్యక్రమ బ్యానర్ ని బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు అందే శ్రీరామ మూర్తి, దాసరి రంగారావు జనసేన నాయకులు, కలికినీడి ప్రసాద్, డి.రవీంద్రనాథ్ ఠాగూర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, అడబాల షణ్ముఖ, గడ్డం వీర, అశోక్, సుబ్బు, అనిత గాలి, యాళ శిరీష, వాసుదేవుడు మిత్రబృందం పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, జూన్ 05 (క్రైమ్ మిర్రర్) :** ఆంధ్రప్రభ పాత్రికేయు లు దాసరి రాహుల్ తల్లిదండ్రులు కీర్తిశేషులు దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. బుధవారం దాసరి రాహుల్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఉగాది శివ చౌదరి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ వేసవిలో మండుటెండలో ప్రతిరోజు 800 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్నా దాసరి రాహుల్ ను అభినందించారు. తల్లిదండ్రులను, గురువులను మరిచిపోతున్న నేటి సమాజంలో దాసరి రాహుల్ ముందుకు వచ్చి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి సేవలు స్మరిస్తూ, గౌరవిస్తూ సమాజాన్ని మేల్కొల్పే ఇలాంటి కార్యక్రమాలు చేయడం నిజంగా అభినందనీయం అని కొనియాడారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం ఆది శ్రీనివాస్ కు వినతి

**మున్నూరు కాపులకు పేరు చివర గుర్తింపు ఉండాలి**

**కూకట్ పల్లి, జూన్ 05 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వములో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల బాలరాజు, పగడాల వెంకటేష్ పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు





పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**కూకట్ పల్లి, జూన్ 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణి చేసారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు అర్షద్ సోను, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సూర్య ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అతిథులుగా ఏ ఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం హాజరై కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పారిశుద్ద కార్మికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, విజయ లక్ష్మి, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందీగా బాలనరసింహ, మాదారి శ్రీను, తిరుపతయ్య, నరేష్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, గణేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాశెట్టి ప్రభాకరావు, బాణాల వెంకటేష్, చారి, మైసయ్య, బాలరాజు, నరేష్, అరుణ్ గౌడ్, నవీన్, అశోక్, సుధాకర్, శ్రీనివాస్, అనిల్, శ్రీలత, మహేందర్, ఎడ్ల రమేష్, రవి గౌడ్, రవి ముదిరాజ్, సత్యపాల్, కుమార్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రేణుక, సాయి భారతి, శంకర్ నాయక్, బాలకృష్ణ, అనిల్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, పవన్, జిబిన్, అంజి, పారిశుద్ద కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాకు క్యాబినెట్ లో చోటు ఇవ్వండి...!

**ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్,ఎమ్మెల్యేలు కాలే యాదయ్య,కవ్వంపల్లి సత్యనారాయణ,మందుల సామెల్...!**

**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ కి వినతి...!**



**నవ భారత్ /(5)వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణలో త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో తమ సామాజికవర్గాలకు కూడా అవకాశం కల్పించాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ను ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్,చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య,మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ప్రభుత్వ విఫ్,ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.మాదిగ సామాజిక వర్గ జనాభా రాష్ట్రంలో 2011 జనగణన ప్రకారం 33 లక్షల మంది ఉన్నారని తెలిపారు.మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీపీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ కి తెలిపే ఢిల్లీ వచ్చాం.మాది న్యాయమైన డిమాండ్. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్ లో స్థానం కల్పించాలి. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గం. మాదిగ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలి.మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్ కి అండగా ఉంది. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల మాకు అభ్యంతరం లేదు.మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చాం. మంత్రివర్గంలో మాదిగలకు కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నాం.మొదటి కేబినెట్ ఏర్పాటులో మాకు అవకాశం దక్కుతుందని భావించాం. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చిన మాకు అభ్యంతరం లేదు’ అని వారు స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో అడ్లూరు లక్ష్మణ్,ఎమ్మెల్యేలు కాలే యాదయ్య,మందుల సామెల్, కవ్వంపల్లి సత్యనారాయణ, ఢిల్లీకి వెళ్లిన వారిలో ఉన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గా మాత పరమేశ్వర సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వార ప్రారంభోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వే సత్యనారాయణ, బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 05 (క్రైమ్ మిర్రర్) :**హస్మత్ పేట పరిధిలో వేంచేసియున్న శ్రీ దుర్గామాత, పరమేశ్వర సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వార%శీ% ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకుడు దండగుల యాదగిరి ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సర్వ సత్యనారాయణ, కూకట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు రాజేందర్, అస్లాం, కెపిహెచ్బి ప్రెసిడెంట్ ప్రవీణ్, రవీందర్ రెడ్డి, కెపిహెచ్బి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్, నాయకులు షహన్షా, కనకరాజు, సందీప్, కిరణ్ గౌడ్, దండగుల అమూల్య, విజయలక్ష్మి, రమాదేవి ప్రగతి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల ప్రణాళికా కార్యక్రమంలో నాలుగవ రోజు ఖిల్లా పార్కులో స్వచ్ఛత కార్యక్రమం

**దేవరకొండ టౌన్ జూన్ 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 4వ రోజు దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఖిల్లా పార్క్ యందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉమెన్ ఫర్ ట్రీస్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ..... “చెట్లు నాటుదాం-పచ్చదనాన్ని పెంచుద్దాం” మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట , సీజనల్ వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తలు పాటించవలసిన వంటి విషయాలపై అవగహాన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం తర్వాత ఖిల్లా పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మరియు ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుట కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మెప్మా టీఎంసీ జగమంతు, మున్సిపల్ స్టాఫ్. మెప్మా ఆర్.పి.లు,. మహిళా సంఘ సభ్యులు, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు..





## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సహజ వనరులను కాపాడడం కోసం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై చిరు వ్యాపారులకు, వినియోగదారులకు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో వస్తువుల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను వాడకుండా నిషేధించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే గాలి, నీరు లాంటి సహజ వనరులకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ఒక అవసరమైన పని అని, ఇది మన భూమి మరియు భవిష్యత్ తరాల కోసం చాలా ముఖ్యమని అన్నారు. మనం పర్యావరణాన్ని కాపాడు కోక పోతే, మన ఆరోగ్యం, జీవనం ప్రమాదంలో పడిపోతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలను నాటడం, కాలుష్య కారకాలైన వాటి వాడకాన్ని నిషేధించడం లాంటి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్మిల ఆనందకుమార్, షమీం ఉన్నిసా బేగం, ఎస్ జ్యోతి, కె మౌనిక, జుబీదా, పి రమాదేవి, మాధవి, ఆసియా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిపై రెవెన్యూ వరుస సదస్సులు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** నూతనంగా అమలులోకి వచ్చిన భూ భారతిపై, మర్రిగూడ రెవెన్యూ అధికారులు, ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.. రోజు వారిగా మండల పరిధిలోని ఆయా గ్రామాలను, మర్రిగూడ తహసీల్దార్ ఆ గ్రామ పరిధిలో గ్రామ సభను ఏర్పాటు చేసి, భూభారతిపై అవగాహన కల్పిస్తూనే, వారి సమస్యలపై పిర్యాదులు కూడా స్వీకరిస్తున్నారు.. మండలంలోని గ్రామాల వారి పిర్యాదులపై త్వరలోనే పరిష్కార మార్గం ప్రభుత్వం చూపుతుందని, భూ భారతితో రైతులకు సత్వర న్యాయం జరగనుందని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు.. అపోహలు మాని నేరుగా రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.. ఈ నేపథ్యంలో మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో తిరుగండ్లపల్లి గ్రామంలో 44, దామెర భీమనపల్లిలో 137 భూ సమస్యల తరుపు పిర్యాదులు వచ్చాయని ఆయన వెల్లడించారు.. త్వరలోనే వాటిని పరిష్కారించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ పాండురంగారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

- తిరుపతమ్మ, గోపయ్య స్వాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** స్వాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.. గురువారం నల్గొండ జిల్లా, వేములపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి దేవాలయంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, అంకమ్మతల్లి, గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు ఉండాలని కోరారు. పంటలు సమృద్ధిగా పండి రైతులకు మంచి ఆదాయం లభించాలని స్వామి వారిని కోరినట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు చెన్నబోయిన శ్రీనివాస్, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, తాజా మాజీ ఎంపీపీ ముఖ్య సలహాదారులు పుట్టల కృపయ్య, కాంగ్రెస్ నాయకులు పేరపాక సతీష్, గంట కృష్ణయ్య, స్వరాజ్యం, వినయ్, సందీప్, సతీష్ రెడ్డి, లింగారెడ్డి, కోలా సైదులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బిఎల్ఆర్ అభిమానులు పాల్గొన్నారు...

# సైన్ బోర్డు లేకుండానే సురభి పరిశ్రమ నిర్వహణ

- పరిశ్రమ కాలుష్యపు నీరు నేరుగా సాదుల్లా నగర్ నగర్ చెరువు లోకి
- పరిశ్రమ వద్దని పోరాటాలు చేసిన పరిసర గ్రామాల ప్రజలు
- పెడ చెవి పెట్టని ప్రభుత్వం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు
- ఇది రెడ్ జోన్ పరిశ్రమా.? లేదా.? అని పొలుష్యన్ కంట్రోల్ బోర్డు తేల్చాలి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 05:** వడ్డేపల్లి శివారులో సురభి ల్యాబొరేటరీస్ అనే కెమికల్ పరిశ్రమ సైన్ బోర్డు లేకుండానే నిర్వహిస్తున్నారు. ఈ పరిశ్రమ వదిలే కాలుష్యపు నీరు నేరుగా సాదుల్లా నగర్ చెరువులో కలుస్తుందని ఆ గ్రామస్తులు తెలిపారు. పరిశ్రమ యజమానులు ఈ పరిశ్రమ నడుస్తాలేదని భూకాయిస్తూనే కెమికల్ పరిశ్రమను రన్ చేస్తున్నారు. ఈ పరిశ్రమలో కెమికల్ తయారు చేస్తు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇలాంటి ప్రమాద కర పరిశ్రమ వద్దని పరిసర గ్రామాల ప్రజలు ఆరునెలల పాటు పోరాటాలు చేశారు. దీనికి పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు కానీ, ప్రభుత్వం కానీ స్పందించలేదు. ఈ పరిశ్రమ కెమికల్ తయారు చేస్తున్న క్రమంలో నల్లటి డస్ట్ గాల్లో కలిసి రోడ్డున పోయే వారి కండ్ల లో పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిశ్రమ నిర్వాహణ పై మొదటి నుండి అనేక అనుమానాలు ఉన్నాయి. మొదటగా రెడ్ జోన్ అనుమతులు పొందిన పరిశ్రమ ప్రజా పోరాటాల తర్వాత గ్రీన్ జోన్ లేదా ఆరెంజ్ జోన్ ఉత్పత్తిలు చేస్తామని ప్రకటించినట్లు తెలిసింది. ప్రభుత్వం గాని , పరిశ్రమ యజమానులు గాని దిగి రాక పోవడంతో చేసేది లేక ప్రజలు దీక్షను విరమించారు. అయితే అదే అదనుగా చూసి పరిశ్రమ



యజమానులు గుట్టు చప్పుడు కాకుండా పరిశ్రమలో రసాయనాల ఉత్పత్తి ప్రారంభించింది. ఇప్పుడు ప్రజలు ఆ పరిశ్రమ నిర్వాహణ పై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ యజమానులు మళ్ళీ రెడ్ జోన్ ఉత్పత్తులనే తయారు చేస్తున్నారని ప్రజల నుండి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి సైన్ బోర్డు లేకుండా పరిశ్రమ నిర్వహిస్తుండటంతో ప్రజల అనుమానాలకు బలం చేకూరుతుంది. ఇప్పటి కైన సంబందిత అధికారులు స్పందించి పరిశ్రమ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయా ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

# మణికొండల వన మహోత్సవ కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య విభాగం విశిష్ట సేలందించిన పారిశుధ్య కార్మికులకు సేవా ప్రశంసా పత్రాలు కమీషనర్ ప్రదీప్‌కుమార్ అందజేశారు. మున్సిపల్ కార్యాలయం నుంచి తిరుమల హిల్స్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి కమీషనర్ ఆధ్వర్యంలో మొక్కలు



నాటారు. పందెం వాగు వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగడంగా నాలా పక్కన చెత్త ఏరివేత చేపట్టారు. అనంతరం తిరుమల హిల్స్ పార్కులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 100 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డీఈ శివసాయి, ఏఈ సంజయ్, బ్రాహ్మకుమారి సంస్థ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం

**నిరుద్యోగుల ఉపాధికి ఊతం**

**: కప్పాటి పాండురంగా రెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నిరుద్యోగ యువతకు ఊతం కాంగ్రెస్ ప్రభుత్వమని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వలేదని ఏడాదికి ఒకటో రెండో ఇచ్చినా అందులో కొన్ని పేపర్‌లీక్స్‌తో వాయిదాపడుతూ వచ్చాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు అడియాశలే అయ్యాయి. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు గత బీఆర్ఎస్ సర్కారు కార్పొరేషన్ రుణాలను కూడా ఇవ్వలేదు. అటు ఉద్యోగాలు లేక ఇటు ఉపాధి లేక నిరుద్యోగుల జీవితాలు నీరుగారిపోయాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నది. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనుకబడిన వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. గతానికి భిన్నం 50 వేల నుంచి 4లక్షల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది. నిరుద్యోగులపై భారం లేకుండా గతంలో ఉన్న సబ్సిడీని రివర్స్ చేసి 70 శాతం ప్రభుత్వం, 30 శాతం లబ్ధిదారుడు భరించేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నది. ఈ సాయంతో నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి అటు తన కుటుంబానికి, ఇటు రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలిచేలా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తున్నది. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో 5 లక్షల మంది నిరుద్యోగ యువకులు వ్యాపారస్తులుగా మారితే రాష్ట్ర జీడీపీ కూడా గణనీయంగా పెరుగనతుందని అన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లకు మించిన వసతులతో అంగన్వాడి ప్రీ..స్కూల్ విద్య



**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ జూన్ 5:** ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లో ఈ ఏడాది నుండి ముందస్తు పాఠశాల విద్య (ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్)ను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయూ) జిల్లా కార్యదర్శి బొందు పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి వాటిని బలోపేతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడిన ఆమె మాట్లాడుతూ, ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ విద్యను సమర్థవంతంగా బోధించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. మూడేళ్లు నిండిన పిల్లల కోసం ఎల్కెజి స్థాయిలో బోధనను అందించేందుకు సెక్టార్ వారీగా టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. పిల్లల కోసం ఫర్నిచర్, పాఠ్య పుస్తకాలు వంటి వసతులను ప్రైవేట్ పాఠశాలల్లో లేనంతగా అందించిందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం సరఫరీతో పాటు బేసిక్ ఎడ్యుకేషన్ అందించేందుకు టీచర్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కొత్త విద్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమాజం సహకరించాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఇంద్రపల్లి సైదమ్మ, తూడి అరుణ, ప్రమీల, స్వరాజ్యం, విజయ, భారతి, రషీదా, కళమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** బిజెపి మండల శాఖ అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ వాతావరణం వస్తున్న మార్పులు, కాలుష్యం పెరుగుదల, గ్లోబల్ వార్మింగ్ నుండి భూమి మీద నివసించే జీవ వైవిధ్యాన్ని కాపాడం కోసం మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు జరుపనున్న కార్యక్రమంలో భాగంగా నందగిరి గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంతో పాటు చెట్లు నాటడం వాటిని రక్షించడం ప్రతి ఒక్కరి భాద్యత అని మన పూర్వికులు నాటిన మొక్కలు నేడు చెట్లుగా పెరగడం వల్లనే మనం ప్రయోజనం పొందుతున్నామని కలుషిత గాలిని శుద్ధి చేయడం ప్రాణవాయువును అందించడం పూలు పండ్లు కాయలు కానుకగా మన ఆకలి తీరుస్తున్నాయని అన్నారు. భావితరాల భవితవ్యం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగుల కొమురెల్లి,కోట మల్లేశం,తోడేటి గట్టయ్య,కూన సాగర్,పెద్ది భీరయ్య, పూసాల సునిల్ పాల్గొన్నారు.

# అర్హులు ఎవరు అధైర్యపడవద్దు మీకు అండగ నేను ఉంటా : ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- **అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది**
- **ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ**
- **రానివారు ఎవరు అధైర్యపడవద్దు**
- **600 చదరపు గజాలు మించకూడదు**
- **క్షేత్ర స్థాయిలో మరోసారి పరిశీలన చేయాలి**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదనీ ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి దశలో అర్హులైన నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మునుగోడులోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,కలెక్టర్ ఇలా త్రిపాఠి లతో కలిసి లబ్ధిదారులకు ఇల్లుల మంజూరి పత్రాలు అందజేశారు... ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దు అధైర్యపడొద్దు అన్నారు. నియోజకవర్గంలో కనీసం పదివేల మందికి ఇందిరమ్మ ఇళ్లు కావాలి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా అన్నారు..అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదు అన్నారు..శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..అర్హులకే అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులపై ఉందన్నారు.. క్షేత్ర స్థాయిలో మరోసారి పూర్తిగా పరిశీలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేశామని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గురువారం 2100 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని ,ఇళ్ల పట్టాలు పొందిన వారు 30 రోజుల్లో నిర్మాణం ప్రారంభం చేయాలన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని 600 చదరపు అడుగులు మించగూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మిరియాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్,జిల్లా గృహా నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,,మార్కెట్ కమిటీ చైర్మన్లు,మాజీ జడ్పీటీసీలు,ఎంపీపీలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం కోసం తెల్లవారుజామునుంచే క్యూ

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ జూన్ 5:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదలలో విస్తృత స్పందన పొందుతోంది. తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం లభిస్తున్న నేపథ్యంలో లబ్ధిదారులు తెల్లవారుజాము నుంచే రేషన్ షాపుల వద్ద క్యూ కడుతున్నారు. ప్రస్తుతం ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున బియ్యం ఇవ్వగా, నలుగురు సభ్యుల కుటుంబానికి నెలకు 24 కిలోలు అందుతోంది. అయితే జూన్, జూలై, ఆగస్టు %-% మూడు నెలల రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేస్తున్నందున బియ్యం తీసుకునేందుకు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ముందుగానే రేషన్ షాపుల వద్ద చేరుతున్నారు. మిర్యాలగూడ పట్టణంలో 43, మండలంలో 40 రేషన్ షాపులు ఉన్నాయి. పట్టణంలోని షాప్ నెంబర్ 26 వద్ద ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులు బియ్యం బస్తాలు, చెప్పులు ఉంచి తమ స్థానం నిర్ధారించుకుంటూ క్యూ లో నిలిచిన దృశ్యాలు కనిపించాయి. "ఆలస్యమైతే బియ్యం అందకపోతుందేమో అనే భయం ఉంది. అందుకే ముందుగానే వచ్చాం," అని లబ్ధిదారుల్లో ఒకరైన సైదమ్మ తెలిపారు. రేషన్ షాపులు తెరిచిన తర్వాత బియ్యం తీసుకుని సంతోషంగా ఇళ్లకు వెళ్లిన దృశ్యాలు మిర్యాలగూడ పలు ప్రాంతాల్లో దర్శనమిచ్చాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెసులుబాటులో భాగంగా, లబ్ధిదారులు తమ వార్డుకు సంబంధించిన షాపు కాకుండా, ఎక్కడ ఉన్నా సరే అందుబాటులో ఉన్న రేషన్ షాపుల నుంచి సన్న బియ్యం తీసుకునే అవకాశం కల్పించారు. అయినా కూడా, చాలామంది తమ ప్రాంత రేషన్ షాపుల వద్దే క్యూ కడుతున్నారు. ఈ పరిస్థితులు చూస్తుంటే, సన్న బియ్యం పథకం ప్రజల్లో విశ్వాసం కలిగించిందని, ప్రజా ప్రభుత్వానికి ఇది సానుకూల ప్రచారంగా మారుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

